# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 14 జూన్ 2024 , పేజీలు 06


ఆరోగ్యవంతమైన

## పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**




**మంచిర్యాల ప్రతినిధి,జూన్ 13 సూర్య మేజర్ న్యూస్ :**
ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని, జిల్లాలో ఈ నెల 28న జరుగనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగు నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్. అనిత, ప్రోగ్రామ్ అధికారి డా. నీరజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 సం.ల నుండి 19 సం.ల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

తరువాయి 2లో

నేరాలు అదుపు చేసేందుకు

## ప్రత్యేక చర్యలు

**- బాధితులకు పోలీస్ అండగా ఉంటూ భరోసా కలిగించాలి - రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**




2 లో

ప్రభుత్వ స్థలాలను

## ఆక్రమించే వారిపై కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**



**నిర్మల్ జూన్ 13, సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రెవెన్యూ, పంచాయతీ, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ లే అవుట్ లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులకు సూచించారు. నూతన లే అవుట్ అనుమతులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల ఆక్రమణలను గుర్తించడం జరిగిందని బాధ్యులకు నోటీసులు జారీ చేయడం తో పాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనీ ఆదేశించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో

## సీజనల్ వ్యాధులు ప్రబకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



**ఆదిలాబాదు,జూన్13,సూర్య మేజర్ న్యూస్ :**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత తో పాటూ జాగ్రత్తలు పాటించేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సీజనల్ వ్యాధుల పై తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు,వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న వాటిని గుర్తించి వెంటనే కూల్చి వెయ్యాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల తాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగు నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

తరువాయి...3లో

## ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్**



**మంచిర్యాల,జూన్ 13, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, ఇప్పటికే నిర్దేశిత లక్ష్యానికి చేరువలో ఉన్నామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 286 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 24 వేల 532 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 56 వేల 116 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి చేసి 267 కోట్ల 53 లక్షల రూపాయలు సంబంధిత రైతు ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్షా 56 వేల 116 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, 1 లక్ష 40 వేల 448 మెట్రిక్ టన్నుల ధాన్యం, 23 వేల 922 మంది రైతుల వివరాలు దాదాపు 90శాతంతో ట్యాబ్లలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

నేరాలు అదుపు చేసేందుకు

# ప్రత్యేక చర్యలు

**- బాధితులకు పోలీస్ అండగా ఉంటూ భరోసా కలిగించాలి**

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**



**నస్పూర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్:**

బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం అయన శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయనకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ మోహన్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, మైన్స్, ముఖ్య మైన ప్రదేశాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సందర్బంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఫ్రీ, ఫెయిర్, ప్రశాంతంగా ఎన్నికల ముందు ప్రచార కార్యక్రమాలు, ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ, తర్వాత కౌంటింగ్ నిర్వహించడం జరిగిందని, ఇప్పటి నుంచి సాధారణ విధులపై దృష్టి పెట్టడంలో భాగంగా పోలీస్ స్టేషన్ విజిట్ చేసి నేరాలకు సంబంధించిన వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై 1 -2024 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు - 2024 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాలు అమలు అవుతున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శ్రీరాంపూర్ ఎస్ఐలు సంతోష్, ప్రసన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**





**మొదటి పేజీ తరువాయి..**

జిల్లాలోని 2 లక్షల 1 వేయి 143 మంది పిల్లలకు ఈ నెల 20వ తేదీన ఆల్బండజోల్ మాత్రలు అందించేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, ఆ రోజు మాత్రలు అందని ఈ నెల 27న మాప్ అప్ రౌండ్ ద్వారా అందించడం జరుగుతుందని,జిల్లాలోని పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనతతో అలసటతో ఉంటారని, శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని,నులిపురుగుల నివారణ కొరకు ఆల్బండజోల్ మాత్రలను



అందించాలని తెలిపారు. చిన్నపిల్లలకు మాత్రలను పొడిచేసి నీటిలో కలిపి త్రాగించాలని,భోజనం చేసిన అనంతరం ప్రతి మాత్రను చప్పరించి తినే విధంగా చూడాలని తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణ కోసం బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన చేయకూడదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,మల విసర్జనను మరుగుదొడ్లను వినియోగించాలని,భోజనం చేసే ముందు,మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రపర్చుకోవాలని, పండ్లను, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, ఆహారాన్ని కప్పి ఉంచాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని, పిల్లలను గోర్లను శుభ్రంగా ఉంచుకునేలా చేయాలని తెలిపారు. మాత్ర వేసిన తరువాత పిల్లలో వికారం, స్వల్ప కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం వంటి లక్షణాలు రావచ్చని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అత్యవసర పరిస్థితులలో సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఉదయం ప్రార్థన సమయంలో ఆల్బండజోల్ మాత్రలు, నులిపురుగుల నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేయాలని, మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఐ.సి.డి.ఎస్. అధికారులు సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా మండలాల పరిధిలోని పిల్లలకు మాత్రల పంపిణీతో పాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ, ఐ.కె.పి., విద్య, పంచాయతీ శాఖల అధికారులు, 108 అత్యవసర సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో చిన్నపిల్లల వైద్యుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు, అంటు వ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాలలో ప్రతిస్పందన బృందాలను ఏర్పాటు చేయాలని, ఆశా కార్యకర్తల వరకు ఎపిడమిక్ మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత 2 సంవత్సరాల నుండి డెంగ్యూ జ్వరాలు వచ్చిన గ్రామాలలో తీసుకుంటున్న చర్యలపై నివేదిక అందించాలని, డెంగ్యూ జ్వరాల నియంత్రణపై కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా చర్యలు చేపడుతున్నామని, ఇందులో భాగంగా జిల్లా ఆసుపత్రిలో, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ డెంగ్యూ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రైవేట్ ఆసుపత్రులలో డెంగ్యూ సంబంధిత వివరాలను జిల్లా ఎపిడమిక్ సెల్లో 9177847667 నంబర్ లో సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం కార్యక్రమంసంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం, జిల్లా సర్వేయలెన్స్ అధికారి డా. ఫయాజ్, మున్సిపల్ కమీషనర్లు, జిల్లాలోని వైద్యాధికారులు, జిల్లా ఆసుపత్రి వైద్యులు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్య కళాశాల సిబ్బంది, సూపర్వైజర్లు, ఎం.ఎల్.హెచ్.పి.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా గ్రామ యువకులు

**తలమడుగు, జూన్ 13, సూర్య మేజర్ :**

తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన దాసరి రవి గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే ఆయన ప్రస్తుతం హైదరాబాద్ హాస్పిటల్లో నుండి సుంకిడి గ్రామానికి రావడం జరిగింది. దాతర రవి కుటుంబం చాలా పేదరికం క చెందింది ఆయనకు తోడుగా వాళ్ళ కుటుంబానికి అండగా అదే గ్రామానికి చెందిన గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా రూ.14 వేల రూపాయలు



ఖర్చుల కొరకు ఇచ్చి ఉదరతని చాటుకున్నారు. పేద కుటుంబాలకు సాయం చేయడం అంటే అదృష్టంగా భావించాలని ఇలాంటి కుటుంబాలకు మరింత మంది ముందుకొచ్చి స్వచ్ఛందంగా సహాయాలు చేతి మీ పక్కన సమస్యలతో బాధపడుతున్న తోడుగా నిలవాలని యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో సుంకిడి మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మరి ప్రవీణ్ ఆశన్న మగ్గిడి ప్రణీష్ లింగన్న జగదీష్ హరీష్ గౌడ్ ప్రణయ్ రామ్ లక్ష్మణ్ మహేందర్ గోపి వంశీ, వైశ్యపురెడ్డి ప్రదీప్ గజానన్ గంగారెడ్డి సంతోష్ అనిల్ ముఖేష్ పాల్గొన్నారు.

### వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు

## ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా పాలాధికారి రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...



వైద్యాధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని అంశాల పై చర్చించుకోవాలని అన్నారు.ట్రైబల్ స్కూల్స్, కేజీబీవీ లను ప్రతీ రోజూ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మంగళవారం, శుక్రవారాలలో డ్రై డే ను నిర్వహించి మురుగు కాలువల పరిశుభ్రత, గుంతలలో,కూలర్లు,కొబ్బరి బోండాలు, తదితర వాటిలో నీరు నిలువ లేకుండా చూడాలని, దోమలు, ఈగలు వాలకుండా శుభ్రత పాటించాలని అన్నారు.ఆర్‌బిఎస్‌కె. 8 టీమ్ లో జిల్లాలో ఉన్నాయని ఈ టీమ్ లు అప్రమత్తంగా ఉండాలని, యాక్షన్ ప్లాన్ తయారుచేసి రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించి గ్రోత్ పెరిగేలా చూడాలని అన్నారు.సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, ఆశ వర్కర్లకు వెయిటింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, గత ఏడాది హై రిస్క్ ఏరియాల పై దృష్టి సారించాలని,అత్యవసర సేవల కోసం అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి నరేందర్,వైద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహా దానం

**నేరడిగొండ, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్**

రక్తం అందక ఎవరు కూడా చనిపోకూడదని,రక్త దానం మహా దానమని శ్రీరాం సొసైటీ అధ్యక్షులు శశికాంత్ అన్నారు. రక్తం అందక ఎవరు చనిపోకూడదని ఉద్దేశ్యంతో పది మంది స్నేహితులు కలిసి 2015 సంవత్సరంలో శ్రీ రామ్ సేన సొసైటీని ఏర్పాటు చేసి



ఇప్పటి వరకు సుమారు10వేల యూనిట్స్ రక్తం అవసరమైన వారికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే ఆదివాసీ గిరిజన గ్రామాల్లో వెళ్లి వాళ్ళకి బ్లడ్ ఆ అసరాల గురించి అవగాహన కల్పించి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, తలసేమియా పిల్లలకు అనీమియా వాళ్ళకి మా సొసైటీ నుండి ఎవరో ఒకరు వచ్చి రక్తం ఇచ్చి ఆదుకుంటామని అవగాహన కల్పించారు.మా సొసైటీ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా అవార్డు అందుకున్నామని,అలాగే అప్పటీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకోవడం జరిగిందని సొసైటీ అధ్యక్షులు శశికాంత్ గౌరవ అధ్యక్షులు లోఖండే అనిల్ కుమార్ ట్రెజరర్ ప్రశాంత్ సెక్రటరీ ప్రమోద్ లోలపు నరేష్ లు పేర్కొన్నారు.

## బాదిత పరామర్శించిన బలరాం జాదవ్

**నేడిగొండ, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని కిస్టాపూర్ గ్రామానికి చెందిన రాజు జాదవ్ యాక్సిడెంట్‌లో మృతి చెందిన కుటుంబాన్ని అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఆయన వెంబడి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



### విత్తనాల,పంటల పై

## రైతులకు అవగాహన కనిపించిన

**తలమడుగు,జూన్13,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాలలో తిరుగుతూ అమ్మే విత్తనాలను రైతులు కొనుగోలు



చేయొద్దని నకిలీ విత్తనాలు అమ్మే అవకాశాలు ఉన్నాయని అలా జరిగితే వెంటనే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు ఏఈఓ సూచించారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఏఈఓ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో విత్తనాలపై మరియు వచ్చే వర్షాకాలపు పంటలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. తలమడుగు మండలం తో పాటుగా అదిలాబాద్ జిల్లాలో గల విత్తన దుకాణాలలో సరిపడ విత్తనాలు కలవు కనుక రైతులు నశిరకం విత్తనాలపై ఆధారపడకుండా అధిక దిగుబడినిచ్చే విత్తనాలను తీసుకోవాలి. లైసెన్సున్న దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసేటప్పుడు విత్తనాలను చూసి మరియు ఎక్స్పరి డేట్ చూసి బిల్లు రాసుకోవాలని ఆ బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. వానాకాలం ప్రారంభం అవుతుంది కాబట్టి రైతులంతా కంగారు పడకుండా భూమిలో సరిపడా తేమశాతం ఉంటేనే విత్తనాల విత్తుకోవాలని భారీ వర్షాలు పడ్డ తర్వాత విత్తనాలు ఎత్తుకుంటే రైతులకు నష్టపోకుండా ఉంటారని సూచించారు.

### ఎంపీ నగేష్‌ను

## సన్మానించిన మండల బిజెపి నాయకులు



**నేరడిగొండ, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్.**

మండల బిజెపి నాయకులు గురువారం ఎంపీ నగేష్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ ఎంపీని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు .ఎంపీ నగేష్ మాట్లాడుతూ మండల కార్య నాయకులు కార్యకర్తలు నా యొక్క గెలుపు కొరకు కష్టపడి పని చేశారని అన్నారు. ప్రతి యొక్క బిజెపి నాయకులకు ప్రతిఫలం ఉంటుందని అన్నారు.సన్మాన కార్యక్రమంలో మండల నాయకులు పరశురాం జాదవ్,గట్టు నారాయణ,తిత్లినారాయణ సింగ్,భీంరావ్ ,రాఘవులు,వెంకటేష్,చోక్కపల్లి రాములు తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ప్రైవేట్ పనులకు

**నేరడిగొండ,జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుంటాల బి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను ప్రైవేటు వ్యక్తులు వాడుకుంటున్నారని స్థానికులు తెలిపారు,ఈ విషయం పై పంచాయతీ



సెక్రెటరీ నీ వివరణ కోరగా,అంతుచిక్కని సమాధానాలు ఇచ్చి నాకు తెలియదని మాట దటేశారు,సర్పంచుల పదవి కాలం ముగిసి పవడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఎవరి స్వంత పనులకు వారు వడుతున్నారో అంతుచిక్కడం లేదు,స్పెషల్ ఆఫీసర్‌లు ఉన్న వారికి తెలిసి జరుగుతున్నాయో తెలియక జరుగుతున్నాయో అంటూ చిక్కడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

**కాగజ్ నగర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్:**

రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొనితోష్ మండల్, ఆశీమ్ మండల్, అశోక్ మండల్, సుకుదేవ్



మండల్, భూపతి సర్కార్, దూకే సర్కార్, శిబ్ సర్కార్, రాహుల్ మండల్, సోటు మండల్, అనుకుల్ రాయ్, సంజీత్ మండల్, గోపాల్ మండల్ లు భాజాపా నాయకులు గోవింద్ మండల్, అశుతోష్ మండల్ ఆధ్వర్యంలో గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు.వీరికి సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో

## ఎంపీపీ రాథోడ్ సజన్ జన్మదిన వేడుకలు



**నేరదిగొండ, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఎంపీపీ రాథోడ్ సజన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కేక్ కట్ చేసి ఎంపీపీ రాథోడ్ సజన్ కు స్వీట్ తినిపించారు .ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు విడిచి చైర్మన్ రవీందర్ రెడ్డి,పండరి,డాక్టర్ జహీర్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఎంపికలో

## ఆదివాసితేగలకు అన్యాయం

### - న్యాయం జరగని పక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తుడుం మోగిస్తాం

**ఇంద్రవెల్లి,జూన్ 13, సూర్య మేజర్ న్యూస్.**

బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఎంపికలో ఆదివాసీ తెగలకు అన్యాయం చేస్తూ వలసవాదీ లంబాడా తెగకే ఎక్కువ సీట్లు వచ్చేటట్లు ఏకపక్షంగా వ్యవహరించారని తుడుం దెబ్బ జిల్లా నాయకులు సోయం రాందాస్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు 2024బి25 విద్య సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల ఎంపిక విషయంలో అవకతవకాలు జరగాయన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపిక కార్యాలయంలో లంబాడ ఉద్యోగులే ఉండడంతో వారి తెగకే ఎక్కువ సీట్లను ఎంపిక చేశారని ఆయన దుయ్యబట్టారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఆదివాసి తెగలకు అన్యాయం జరిగిందాని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ చొరవ తీసుకొని ఆదివాసి తెగలకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తుడుం మోగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మాజీ సర్పంచ్, జైరాం తూడుం దెబ్బ నాయకులు,పెందు ర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇ పి ఆపరేటర్ల పరీక్షల ఏర్పాట్ల పై

## ఏరియా జీఎం సంజీవరెడ్డి సమీక్ష



**శ్రీరాంపూర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ సింగరేణిలో అంతర్గత ఇపి ఆపరేటర్ల పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో శ్రీరాంపూర్ జిఎం బి.సంజీవరెడ్డి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈనెల 18.06 2024 నుండి 21.06.2024 వరకు సింగరేణిలో అంతర్గత ఉద్యోగులకు ఏరియాలోని ప్రగతి మైదానంలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరు కావాలని అన్నారు. పరీక్షల్లో ఎటువంటి అవకతవకతవకలకు తావు లేకుండా పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డి జి యం పర్సనల్ అరవిందరావు, వర్క్ షాపు డీజీఎం రవీందర్, సివిల్ ఇన్చార్జి డిజిఎం రాము, సీనియర్ పి ఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ చేసిన

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి

**వేమనపల్లి,జూన్13,సూర్య మేజర్ న్యూస్**
తమకు ఎరువుల కొరత ఉందని బుధవారం మండల కేంద్రంలో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయగా స్పందించిన జిల్లా



వ్యవసాయ శాఖ అధికారి సురేఖ గురువారం మండల కేంద్రంలో ఎరువుల,పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు.అనంతరం రైతులను పిలిపించి రైతులతో మాట్లాడడం జరిగింది.రైతులు తమకు వానా కాలానికి సరిపడా ఎరువులు అందుబాటులో లేవని తెలుపగా సానుకూలంగా స్పందించి రైతులకు అవసరానికి ఎనభై మెట్రిక్ టన్నుల యూరియా,డీఏపీ తప్పకుండా ఎరువులు పంపిస్తానని హామీ ఇచ్చారు.తనిఖీలో భాగంగా వినాయక ఫెర్టిలైజర్,అయ్యప్ప ట్రేడర్స్,ప్రనిత ట్రేడర్స్ సప్తగిరి ఫెర్టిలైజర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ దుకాణదారులు విత్తనాలు,ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రైతులకు కచ్చితంగా ఒరిజినల్ రసీదును ఇవ్వాలని ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే అమ్మాలని సూచించారు.స్టాక్ బోర్డు పై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు.బిల్ బుక్కులను,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం ఎరువుల గోదాములకు వెళ్లి ఏ ఏ ఎరువులు ఎంత స్టాక్లో ఉన్నాయని తనిఖీ చేశారు.దుకాణదారులు ఎరువులు, పురుగుమందులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు.వీరితో ఏఈఓ రోక్సర్ సుల్తానా రైతులు పాల్గొన్నారు.

### అంతర్గత ఉద్యోగాలను భర్తీ చేయాలి

**శ్రీరాంపూర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని రకాల డిపార్ట్మెంట్ యందు ఇందారం ఓసి, వర్క్ షాప్, ఏరియా స్టోర్, టింబర్ యార్డ్, సివిల్, సిహెచ్ పి, డిస్పెన్సరీ నందు ఖాళీలను,ఏరియాలోని అండర్ గ్రౌండ్ మైన్ల నుండి అంతర్గత ఉద్యోగాలు ఓవర్ మెన్,ఈఎన్ఎం సూపర్వైజర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్,వెల్డర్, సర్వేయర్ సిబ్బంది, జనరల్ మజ్దూర్లను వెంటనే భర్తీ చేసి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో సింగరేణిలోనే ముందు ఉండాలని చేస్తున్నదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జ్ పెట్టం లక్ష్మణ్, మాజీ వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి సింగరేణి యాజమాన్యాని డిమాండు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## త్వరలో మీ సేవలో బార్ కోడ్ సేవలు

**నిర్మల్ జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లాలోని మీ సేవ కేంద్రాల్లో ఈనెల 25 నుంచి బార్ కోడ్ సేవలు అందుబాటులోకి వస్తున్నట్లు జిల్లా మేనేజర్ నదీమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లో మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. ఇప్పటికే ఈ సేవ కేంద్రాల్లో బార్కోడ్ పేమెంట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలో మీ సేవలో కూడా అందుబాటులోకి



రానున్నట్లు తెలిపారు. మీ సేవ డీఎం ప్రవీణ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కరెంట్ కోతలు ఉండొద్దు

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**కడం,జూన్ 13, సూర్య మేజర్ న్యూస్ :**
గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.కడం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం




ఏర్పాటు అయిందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కారిస్తామన్నారు.కడం ప్రాజెక్టుకు దాదాపుగా మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని, త్వరలో రైతులు కష్టాలు తిరుతాయాని పేర్కొన్నారు. గ్రామాల్లో కరెంటు కోతలు లేకుండా కరెంటు శాఖ అధికారులు చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి స్థానిక డాక్టర్లు ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహనా కల్పించాలన్నారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు ఇబ్బంది పెట్టొద్దని అన్నారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు పూర్తి కాకముందే ప్రజలు అందులో ఉంటున్నారని, అది మంచి పద్ధతి కాదని, ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలనీ కోరారు. నిజమైన నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికీ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీడీఓ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్లో రాణిస్తున్న నిర్మల్ క్రీడాకారులు

**నిర్మల్ జూన్ 13, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా అండర్ 16, 19 క్రీడాకారులు ఉత్తమ ఆటను ప్రదర్శిస్తున్నారని జిల్లా క్రికెట్ కోచ్ రామరాజు అన్నారు. బుధవారం నిర్మల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని నార్త్ జోన్లో జరిగిన మ్యాచ్, అంతర్ జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ చూపిస్తున్నారని పేర్కొన్నారు. వారికి జిల్లా నుంచి మరింత ప్రోత్సాహం అందితే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే

## ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**కడం,జూన్ 13, సూర్య మేజర్ న్యూస్ :**
తరగతిగదిలో దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని,ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం



అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.కడం మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ప్రో. జయశంకర్ బడిబాట



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతుందన్నారు. పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి పేదవాడికి నాణ్యమైన అందించేందుకు కృషి చేస్తున్నమని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీ వాడి విద్యా బోధనను అందిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేశారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లితండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్

## తీసివేసే ఆలోచన వెనక్కి తీసుకోవాలి

**- ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్**

**బెల్లంపల్లి టౌన్, జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**
చీకటి గుహల్లో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా బొగ్గు బావుల్లో దిగితే ఇల్లందులో బొగ్గు పుడితే తర్వాత పుట్టింది బెల్లంపల్లిలోనే కాబట్టి సింగరేణి యాజమాన్యం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని తీసివేసే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి. సింగరేణి ఆసుపత్రిలో బో గ్గుగనుల్లో పనిచేసే కార్మికులకు ఏ ఒక్క చిన్న గాయమైన కూడా ఇక్కడ ఆయింట్మెంట్లకు మాత్రమే పరిమితంగా ఉంది సిబ్బంది లేక సింగరేణి కార్మికులు సింగరేణి కార్మిక కుటుంబాలు చాలా ఇబ్బందుల



పాలవుతున్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సిబ్బందిని వెంటనే అందుబాటులోకి తేకుంటే మా ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో కూడా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి కార్మికుల ఓట్లతో గెలిచిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా స్పందించి బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ ను తరలించకుండా చూసుకునే బాధ్యత ఎమ్మెల్యే కి ఉంది సింగరేణి యాజమాన్యం ఇలాగే ముండి వైఖరి చేస్తే తగిన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఎం సి పి ఐ యు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మంచిర్యాల జిల్లా కమిటీ తెలిపారు.

పిల్లల వికాసం కొరకు

# బ్రైటర్ మైండ్స్ వేసవి శిబిరం

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల,జూన్13, సూర్య మేజర్ న్యూస్ :**

పిల్లలు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా భౌతిక, మానసిక వికాసానికి శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్



ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా బ్రైటర్ మైండ్స్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. నస్పూర్ నిర్వహించిన బ్రైటర్ మైండ్స్ వేసవి శిబిరానికి హాజరై పిల్లలకు ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని వివిధ రకాల మాధ్యమాలు, పరికరాలతో మనుషుల ఆలోచన శక్తి క్షీణిస్తుందని, చిన్నతనం నుండి పిల్లల మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తూ వారు భావోద్వేగాలకు లోను కాకుండా విద్య, పోషకాహారం, భౌతిక, మానసిక వ్యాయామం, మంచి నిద్ర, ఆధ్యాత్మికమైన ప్రశాంత వాతావరణంలో పెరిగేలా కృషి చేయాలని తెలిపారు. బ్రైటర్ మైండ్స్ శిబిరంలో మెదడుకు వ్యాయామం, ప్రాణాయామం, యోగ, ముద్ర, జ్ఞాపకశక్తి / వినోద ఆటలు, చిత్రలేఖనం, మెదడు సంబంధిత ఆటలు ఆడించి పిల్లలను చైతన్యవంతులను చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డా. వెంకటేష్ పాలకుల, జోనల్ కో-ఆర్డినేటర్ సతీష్ జంజిరాల తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ కడెం మండలంలో

# ఎక్సైజ్ అధికారుల దాడి

**ఖానాపూర్ రూరల్ జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**

సి.నర్సింహారెడ్డి ఎక్సజ్ డిప్యూటీ కమీషనర్ ఆదిలాబాద్ ఆదేశాల మేరకు ఎంఏ.రాజాక్,డిపిఈఓ.నిర్మల్ ఆధ్వర్యంలోఖానాపూర్,కడెం మండలంలో నర్సాపూర్,మాస్తాపేట్,ఎల్లాపూర్,మద్దిపడగ గ్రామాల్లో ఎక్సజ్ అధికారులు దాడులు నిర్వహించగా 2 కేసులు నమోదు చేసి 2 వ్యక్తులను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకొని 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినారు.వివిధ కేసులలో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను ఖానాపూర్ తహసీల్దార్ ముందు,10 మంది నిందితులను కడెం తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఇంకోసారి నాటుసారాయి విక్రయిస్తూ పట్టుబడితే 6 నెలల జైలు శిక్ష లేదా 1,00,000 రూపాయలు జరిమానా విధిస్తారని నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ వసంత్ రావు తెలిపారు.ఈ దాడుల్లో నిర్మల్ ఎక్సజ్ ఎస్ ఐ వసంత్ రావు , సిబ్బంది రషీద్, వెంకటేష్, రవీందర్, రవళి పాల్గొన్నారు.



ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి

# తగు చర్యలు తీసుకుంటాం

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్



**మంచిర్యాల టౌన్,జూన్13, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మంచిర్యాల పట్టణం ఇస్లాంపుర ప్రాంతంలో గురువారం గోడ కూలి ముగ్గురు మృతి చెందిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఇంటి నిర్మాణం చేస్తున్న సమయంలో ప్రక్కన ఉన్న ఇంటికి సంబంధించిన ప్రహరీ గోడ కూలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వక్ఫ్ బోర్డ్ భూములకు

# 10లక్షల 9వేల ఆదాయం



**ముధోల్, జూన్13 ,సూర్య మేజర్ న్యూస్**

బాసర మండల వ్యవసాయ వక్ఫ్ బోర్డ్ భూములకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా 137 ఎకరాల20 గుంటల వ్యవసాయ భూమికి రూ.10.9 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ దస్తగిరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అభిమన్యు, జూనియర్ అసిస్టెంట్ అశ్వక్ అహ్మద్ పాల్గొన్నారు.

# ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



**నిర్మల్ జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ సోఫీనగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ హజరత్ సోఫీ హుస్సేన్ అలీషా ఖాద్రీ సత్తారీ రహమతుల్ ఆలై వారి ఉర్సే - ఏ - షరీఫ్ ఉత్సవాలను పురస్కరించుకొని ఆ ప్రాంతంలో మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈనెల 22, 23,24 న మూడు రోజులపాటు ప్రతి సంవత్సరం జరిపే విధంగానే ఈ సంవత్సరం కూడా భక్తి ప్రవత్తులతో అత్యంత వైభవంగా కొనసాగే ఉత్సవాలకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. నిర్మల్ మున్సిపల్ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

# బెల్లంపల్లి: 'రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి'

- బెల్లంపల్లి ఏసీపీకి వినతి పత్రం అందించిన బస్తీవాసులు

**బెల్లంపల్లి టౌన్, జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లి పట్టణంలోని రహదారులను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంట్రాక్టర్ బస్తీ వాసులు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ. రహదారులను ఆక్రమించుకొని అక్రమ కట్టడాల వలన బస్తీల్లోకి 108 అంబులెన్స్ రాలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పలుచోట్ల మద్యం సేవించి మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా కాంట్రాక్ట్ బస్సులో పెట్రోలింగ్ జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్ నిట్టూరి రాములు కాసర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు

## 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**రామకృష్ణాపూర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నంది వెంకటస్వామి ఇటీవల



పాముకాటుకు గురై మరణించడం జరిగింది, అధికారంలో ఉన్నా..లేకున్నా.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మరోసారి నిరూపించారు,మృతుని కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందించడం జరిగినది. మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు & చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి రెండు లక్షల రూపాయల చెక్కును అందించేలా కృషి చేశారు. బాల్క సుమన్ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్, మృతుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు స్వయంగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న గుంత పూడ్చివేత



**నిర్మల్ జూన్ 13 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌లోని సోమవార్ పెట్ ఉన్నత పాఠశాల సమీపంలో రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతను మున్సిపల్ సిబ్బంది బుధవారం పూడ్చివేశారు. గతంలో మున్సిపల్ తాగునీటి పైప్ లైన్కు మరమ్మతులు చేసేటప్పుడు గుంత తవ్వారు. కాగా కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు ఈరోజు గుంతను పూడ్చివేశారు.

సూర్య



### జిల్లాలో పశువుల అక్రమ రవాణా

# అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**నిర్మల్ జూన్ 13, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పశువుల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల అక్రమ రవాణా చట్ట విరుద్ధమని, అక్రమంగా పశువులను రవాణా చేస్తే బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్రాష్ట్ర, జిల్లా చెక్ పోస్టుల వద్ద పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, నిరంతరం తనిఖీలు నిర్వహించాలని సూచించారు. 14 సంవత్సరాలు నిండని పశువులను ఎట్టిపరిస్థితుల్లో రవాణా చేయకూడదని, సంబంధిత డాక్యుమెంట్లను క్షున్నంగా పరిశీలించాలని అన్నారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అనుమతి పత్రాలు లేకుండా పశువులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దులతో సహా మొత్తం 27 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద నిరంతరం పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశామన్నారు. రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల రవాణా పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

### జిల్లాల్లో మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు -కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

అనంతరం జిల్లాల్లో మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.జిల్లా ఏరియా ఆసుపత్రిలో డ్రగ్స్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులు మాదక ద్రవ్యాల రవాణా పై నిఘా పెంచాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్యం నుంచే పిల్లలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎస్పీ గంగారెడ్డి, డీఈవో రవీందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్, డీఎంహెచ్ వో ధన్ రాజ్, జెడ్పీ సీఈవో గోవింద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు నష్టం కలిగించే, ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి

**- ఆశాల సమస్యలు పరిష్కరించాలి సీఐటీయూ డిమాండ్**

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్**



**నిర్మల్ జూన్ 23 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోలో ఎఒకి ఆశాల సమస్యలను పరిష్కారం చేయాలని గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు, మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారు.రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం,ఆన్లైన్ పని చేయడం,బిపి, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు.ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారు.తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు.వీటితోపాటు గర్భిణి,బాలింతలు,చిన్నపిల్లలు, ఇతరప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు.కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. (డబ్ల్యూ.ఎచ్.ఓ.) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించింది. అన్ని పనులను నిర్వహిస్తూ. ఇంత సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. కావున వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను వెంటనే విరామించుకోవాలి.ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చెయ్యాలి.ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి.ఆశలకు పని భారం తగ్గించాలి జాబ్ కార్డు ఇవ్వాలి.కనీస ఫిక్స్డ్ వేతనం 26,000 రూ చెల్లించాలి.పి ఎఫ్, ఇ ఎస్ ఐ పెన్షన్ ఇన్సూరెన్స్ 50లక్షల సౌకర్యం కల్పించాలి.ప్రతినెలా 2వ తేదీన వేతనాలు చెల్లించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.సమస్యలు పరిష్కరించని ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లిసిఐటియు జిల్లా అధ్యక్షులు పి.గంగామణి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సుజాత, అధ్యక్షులు సి హెచ్. చంద్రకళ, ఉపాధ్యక్షులు విజయ, ఇంద్రమల, అనసూర్య, కోశాధికారి రామలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శిలు మంజుల, మౌనిక, రాధా, సుగ్న, సులోచన, కమల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల మైదానంలో జూన్ 18,19న ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్ష

**మందమర్రి టౌన్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మందమర్రి, బెల్లంపల్లి ఏరియా అభ్యర్థులకు జూన్ 18, 19న పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నాలుగు రోజులు పాటు సింగరేణి మైదానంలో ఇతరులకు అనుమతి లేదనీ ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా జిఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలో ఈపి ఆపరేటర్ ట్రైనీ కొరకు 187 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో జూన్ 18, 19న ఎంపిక పరీక్ష నిర్వహించి, ఎంపిక చేయడం జరుగుతుందన్న తెలిపారు. ఈ ఎంపిక పరీక్ష పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుండి నిర్వహించబడుతుందన్నారు. అదేవిధంగా ఈపి ఆపరేటర్ ట్రైనీ ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో మైదానాన్ని జూన్ 16 నుండి 19 వరకు సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం మూసివేయడం జరుగుతుందని తెలిపారు. మైదానానికి వ్యాయామం కొరకు వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈడి డిజిఎం రాజన్న, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, కేకే ఓసిపి ఇంజనీర్ రాజు, వర్క్ షాప్ ఎస్ఈ నాగరాజు నాయక్, డివైపిఎంలు మైత్రేయ బందు, సత్యబోస్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.



## ఏ.ఐ.ఎస్.బి 74 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**...వార్షికోత్సవాల పోస్టర్స్ ఆవిష్కరణ**




**ముధోల్,జూన్13,సూర్య మేజర్ న్యూస్**

జూన్ 25 న జరిగే అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎ స్.బి 74 వ వార్షికోత్సవాల జయప్రదం చేయాలని గురువారం మండల కేంద్ర మైన ముధోల్‌లోని నాక్షన్ నగర్ వద్ద ఏ.ఐ.ఎస్.బి పోస్టర్ల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముధోల్ నియోజకవర్గం ఏ. ఐ.ఎ స్.బి ఇన్చార్జి వాగ్మారే అమూల్ మాట్లాడుతూ ఏ.ఐ.ఎస్.బి 1951లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఏర్పడిం దన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకై కుల,మత,ప్రాంతాలకు అతీతంగా సోషలిజం సాధనకై నేతాజీ కలలు కన్నా భారతదేశ పుననిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ఏ.ఐ.ఎస్.బి ఉద్యమిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ విద్యా సంస్థల యూనివర్సి. టీల పరిరక్షణకై అలుపెరుగని పోరా టాలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా 74 వ వార్షికోత్సవాలను ఏ.ఐ ఎస్.బి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో చింటూ,దిలీప్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు త్వరలోనే డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు-ఆర్డీవో

**భైంసా,జూన్ 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని లబ్ధిదారులకు త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేస్తామని భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి స్పష్టం చేశారు.సానిటేషన్,నీరు,విద్యుత్ వంటి కారణాల వల్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని తెలిపారు.ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే పనులు పూర్తిస్థాయిలో నిర్వహించి లబ్ధిదారులకు ఇళ్ళను అందిస్తామని అన్నారు.

### చీకట్లో మగ్గుతున్న వీధులు

**పెంబి, జూన్13,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలోని 1వ 2వ వార్డుల్లో గత మూడు రోజులుగా వీధి దీపాలు వెలగక ఆయా వార్డుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో రాత్రి పూట పాములు,తేల్లు రోడ్ల మీద తిరుగుతూ ఇంటి పరిసరాల్లోకి వస్తున్నాయని పలువురు అంటున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

